జాతీయ తెలుగు దినపత్రిక
ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజల కోసం
ఖమ్మం
శనివారం | 18 | జులై | 2026 ◆ పేజీలు : 6



# ఎల్ నినో ప్రభావంతో రైతులు ప్రత్యామ్నాయ పంటల వైపు దృష్టి సారించాలి

**జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్**

- వర్షాభావ పరిస్థితులను బట్టి తక్కువ రోజుల్లో దిగుబడి ఇచ్చే సాగుకు ప్రాధాన్యత ఇవ్వండి
- కూసుమంచి మండలం పోచారం గ్రామంలోని పోలాలలో రైతులకు ఎల్ నినో ప్రభావాన్ని వివరించిన జిల్లా కలెక్టర్

పాలేరు ఆర్.సీ జూలై 17 ప్రజా జ్యోతి

ఎల్‌నినో ప్రభావంతో వర్షాభావ పరిస్థితులు నెలకొన్నందున రైతులు నీటి సామర్థ్యాన్ని బట్టి తక్కువ రోజుల్లో దిగుబడినిచ్చే పంటలను సాగు చేసుకోవాలని జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ తెలిపారు.పాలేరు నియోజకవర్గం కూసుమంచి మండలం పోచారం గ్రామంలో ఎల్ నినో ప్రభావం కారణంగా జిల్లా రైతాంగంలో నెలకొన్న ఆందోళన తొలగించేందుకు జిల్లా కలెక్టర్ పొలం బాట పట్టారు. రైతులతో మాట్లాడి వర్షాభావ పరిస్థితులు కారణంగా ఎదురయ్యే ఇబ్బందులు వివరించారు. వరికి బదులుగా ప్రత్యామ్నాయ పంటలు పండించాలని సూచించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ మాట్లాడుతూ, రైతులు బోరు బావుల నీటి సామర్థ్యాన్ని బట్టి ప్రత్యామ్నాయ పంటలను సాగు వైపు మొగ్గు చూపాలని అన్నారు. జూన్ నెల నుంచి ఇప్పటి వరకు జిల్లాలో తక్కువ శాతం వర్షపాతం

మిగతా 2 లో...

# ఇసుక ట్రాక్టర్ల బీభత్సం

డబుల్ రోడ్డునూ వదలని వైనం

తెల్లవారుజామున ప్రాణాలు గుప్పెట్లో పెట్టుకుని ప్రయాణిస్తున్న ద్విచక్ర వాహనదారులు



2 లో..

రహదారులపై ఇసుక ట్రాక్టర్ల బీభత్సం పరాకాష్టకు చేరుకుంది. విశాలమైన డబుల్ రోడ్డును సైతం ఇసుక ట్రాక్టర్లు పూర్తిగా ఆక్రమించడంతో సాధారణ ప్రయాణికులు భయభ్రాంతులకు గురవుతున్నారు. ఏకకాలంలో సుమారు 60 కి పైగా ఇసుక ట్రాక్టర్లు రోడ్డుపై బారులు తీరి వెళ్తుండటంతో ద్విచక్ర వాహనదారులు బెంబేలెత్తి పోతున్నారు.

- ముదిగొండ, ప్రజా జ్యోతి

# భూ రీ-సర్వేను సమగ్రంగా నిర్వహించాలి

- జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్
- సంబంధిత రైతుల సమక్షంలోనే సరిహద్దుల నిర్ధారణ చేయాలి
- ప్రజల సందేహాలను అక్కడికక్కడే నివృత్తి చేసి పూర్తి అవగాహన కల్పించాలి
- తిరుమలాయపాలెం మండలం కాకరవాయి గ్రామంలో నిర్వహిస్తున్న భూ రీ-సర్వే పనులను క్షేత్రస్థాయిలో పరిశీలించిన జిల్లా జిల్లా కలెక్టర్



ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్ఠాత్మకంగా అమలు చేస్తున్న భూ రీ–సర్వే కార్యక్రమాన్ని అధికారులు సమగ్రంగా,పారదర్శకంగా, నిబంధనలకు అనుగుణంగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. ఆదేశించారు.శనివారం పాలేరు నియోజకవర్గంలో జిల్లా కలెక్టర్ విస్తృతంగా పర్యటించారు. తిరుమలాయపాలెం మండలంలోని కాకరవాయి గ్రామంలో కొనసాగుతున్న భూ రీ–సర్వే పనులను కలెక్టర్ క్షేత్రస్థాయిలో పరిశీలించారు.సర్వే నిర్వహణ తీరును పరిశీలిస్తూ రైతులతో నేరుగా మాట్లాడి వారి అభిప్రాయాలు తెలుసుకున్నారు. సర్వే ప్రక్రియపై రైతులు వ్యక్తం చేసిన సందేహాలు, సమస్యలను ఓర్పుతో విని వాటిపై స్పష్టమైన వివరణ ఇచ్చి నివృత్తి చేశారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ మాట్లాడుతూ ప్రతి పట్టాదారు భూమిని సంబంధిత భూయజమానులు, రైతుల సమక్షంలోనే సర్వే చేసి, సరిహద్దులను ఖచ్చితంగా గుర్తించాలని

మిగతా 2 లో...

# పాడి పశువుల కొనుగోలు ప్రక్రియ పారదర్శకంగా నిర్వహించాలి

- జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్
- జాబితా ఖరారైన వెంటనే రుణాలు మంజూరు చేసి,లబ్ధిదారుల ఆమోదంతో పాడి పశువులు కొనుగోలు చేయాలి
- ఇందిరా మహిళా డెయిరీ పథకంలో పరిపాలనా వ్యయాలను నియంత్రించాలి
- పాడి పశువుల కొనుగోలుకు ఎస్‌ఓపీ ఖరారు చేసి ప్రతి మండలంలో ప్రత్యేక కమిటీ ఏర్పాటు చేయాలి

2 లో...



## భూ రీ-సర్వేను సమగ్రంగా నిర్వహించాలి

(మొదటి పేజీ తరువాయి...)

అధికారులను ఆదేశించారు. భవిష్యత్తులో ఎలాంటి భూ వివాదాలు తలెత్తకుండా ప్రతి అంశాన్ని నిబంధనల ప్రకారం నమోదు చేయాలని సూచించారు. సర్వే ప్రక్రియలో ఎలాంటి పొరపాట్లకు తావు లేకుండా అత్యంత జాగ్రత్తతో పని చేయాలని కలెక్టర్ తెలిపారు.భూ రీ–సర్వేపై ప్రజలకు పూర్తిస్థాయిలో అవగాహన కల్పించడం అధికారుల బాధ్యత అని కలెక్టర్ అన్నారు.గ్రామస్థులు అడిగే ప్రతి సందేహానికి వెంటనే సమాధానం ఇచ్చి వారికి విశ్వాసం కల్పించాలని సూచించారు.ప్రభుత్వం నిర్దేశించిన మార్గదర్శకాలను తప్పనిసరిగా పాటిస్తూ భూ రికార్డులను ఎప్పటికప్పుడు నవీకరించాలని, అధునాతన సాంకేతిక ప్రమాణాలతో నాణ్యమైన సర్వే నిర్వహించాలని అధికారులకు దిశానిర్దేశం చేశారు.రెవెన్యూ, సర్వే శాఖ అధికారులు పరస్పర సమన్వయంతో పనిచేసి భూ రీ–సర్వే కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని,రైతులకు పారదర్శకమైన,వేగవంతమైన సేవలు అందించడమే రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని జిల్లా కలెక్టర్ స్పష్టం చేశారు.ప్రతి రైతు తన భూమికి సంబంధించి ఖచ్చితమైన రికార్డులు పొందేలా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు.ఆనతరం తిరుమలాయపాలెం మండలంలో సీతారామ ప్రాజెక్టు లో భాగంగా నిర్మిస్తున్న టన్నెల్ పనులను కలెక్టర్ పరిశీలించారు.ఈ కార్యక్రమంలో ఆర్డీవో శ్రీనివాస్, తహసీల్దార్ విల్సన్,ఇర్రిగేషన్ డిఈ రమేష్ రెడ్డి,డిప్యూటీ తహసీల్దార్ సుధీర్,సర్వే అధికారులు,రెవెన్యూ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఎల్ నినో ప్రభావంతో రైతులు ప్రత్యామ్నాయ పంటల వైపు దృష్టి సారించాలి

(మొదటి పేజీ తరువాయి...)

మాత్రమే నమోదైనందున, భూగర్భ జలాలపై ఒత్తిడి పెరిగే అవకాశం ఉందన్నారు. అందువల్ల రైతులు తమ బోరు బావుల్లో అందుబాటులో ఉన్న నీటి సామర్థ్యాన్ని అంచనా వేసుకుని, అధిక నీరు అవసరమయ్యే పంటల విస్తీర్ణాన్ని తగ్గించి, స్వల్పకాలిక పంటలను సాగు చేయడం ఉత్తమమని సూచించారు. ఎల్ నినో ప్రభావంతో వర్షాలు తక్కువగా కురిసే అవకాశం ఉందని వరిసాగుకు బదులు ఆరుతడి పంటలు సాగు చేయాలని తెలిపారు. రిజర్వాయర్లలో నీటి నిల్వలు తక్కువగా ఉన్నాయని, వరి సాగు చేసి రైతులు నష్టపోకుండా ఉండేందుకు అవగాహనా కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని తెలిపారు. జిల్లాలో ఎక్కడ యూరియా కొరత లేదని కావాలసిన నిల్వలు ఉన్నాయని అన్నారు. ప్రత్యామ్నాయ పంటలకు కావాల్సిన ఆరుతడి పంటల విత్తనాలు అందుబాటులో ఉన్నాయని రైతులు వాటిని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. రుతుపవనాలు ఆలస్యంగా ప్రారంభమయ్యే పరిస్థితుల్లో పంటలకు అనువైన స్వల్పకాలిక, కరువును తట్టుకునే వ్యవసాయ సాగు చేయాలని తెలిపారు. వ్యవసాయ శాఖ అధికారులు సూచించే పంటల పద్ధతులను తప్పనిసరిగా పాటించాలని, వాతావరణ మార్పుల ప్రభావాన్ని దృష్టిలో ఉంచుకొని రైతులు సంప్రదాయ సాగు విధానాలకు బదులుగా శాస్త్రీయ వ్యవసాయ పద్ధతులను అవలంబించాలని,నీటిని ప్రతి చుక్కను పొదుపుగా వినియోగిస్తూ తక్కువ వ్యవధిలో అధిక ఆదాయం అందించే కూరగాయలు, వివిధ రకాల సాగుపై దృష్టి సారించాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో కూసుమంచి తహసిల్దార్ డి. సైదులు, మండల వ్యవసాయ అధికారిణి ఆర్. వాణి, అధికారులు, రైతులు, తదితరులు పాల్గొన్నారు.

## దుబాయి ఉద్యోగాలకై జూలై 21న ఇంటర్వ్యూ నిర్వహణ జిల్లా ఉపాధి అధికారిణి మాధవి

**హైదరాబాద్ మాసబ్ ట్యాంక్ టామ్ కామ్ కార్యాలయంలో ఇంటర్వ్యూ నిర్వహణ**

**ఆసక్తి, అర్హత గల అభ్యర్థులు ఇంటర్వ్యూకు నేరుగా సర్టిఫికెట్ లతో హాజరు కావాలి**

**ఖమ్మం ప్రతినిధి, ప్రజాజ్యోతి** యునైటెడ్ అరబ్ ఎమిరేట్స్ (యూఏఈ) దుబాయిలో ఉన్న ఒక ప్రముఖ కంపెనీలో అత్యవసర విదేశీ ఉద్యోగాల అవకాశాల కోసం టామ్ కామ్ ఆధ్వర్యంలో ఈ నెల 21న ఇంటర్వ్యూ నిర్వహిస్తున్నట్లు, ఆసక్తి, అర్హత గల అభ్యర్థులు నేరుగా ఇంటర్వ్యూ కు హాజరు కావాలని జిల్లా ఉపాధి అధికారిణి ఎన్. మాధవి శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు.క్లీనర్స్, టైల్ మేసన్,ఆల్రౌండ్ మేసన్, బ్లాక్ ప్లాస్టర్ మెసన్ ,స్టీల్ ఫిక్సర్, షట్టరింగ్ కార్పెంటర్,ప్లంబర్, ఇండస్ట్రియల్ ఎలక్ట్రీషియన్, ఫినిషింగ్ కార్పెంటర్, ఎం.ఐ.జి.వెల్డర్,జనరల్ హెల్పర్ ట్రేడులలో 500 మంది అభ్యర్థులు అవసరం ఉన్నదని తెలిపారు.ఎంపికైన అభ్యర్థులకు పని గంటలు రోజుకు 9 గంటలు ఓవర్ టైమ్ తో ఉంటాయని,నైపుణ్య గ్రేడ్ ప్రకారం ఓవర్ టైమ్ తో పాటు జీతం అందించబడుతుందని, ఈ నియామకం ఆఫ్ లైన్ ఇంటర్వ్యూ ప్రక్రియ ద్వారా జరుగుతుందని, హైదరాబాద్ లోని మాసబ్ ట్యాంక్ సమీపంలో ఉన్న కొత్త టామ్ కామ్ కార్యాలయంలో ఈ నెల 21న నిర్వహించు ఇంటర్వ్యూకు ఆసక్తి, అర్హత గల అభ్యర్థులు రెజ్యూమ్, పాస్పోర్టు, విద్యార్హత, అనుభవ ధృవపత్రాలతో నేరుగా హాజరు కావాలని జిల్లా ఉపాధి అధికారిణి ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

# ఇసుక ట్రాక్టర్ల బీభత్సం



**డబుల్ రోడ్డునూ వదలని వైనం**

**తెల్లవారుజామున ప్రాణాలు గుప్పెట్లో పెట్టుకుని ప్రయాణిస్తున్న ద్విచక్ర వాహనదారులు**

**రహదారులపై ఇసుక ట్రాక్టర్ల బీభత్సం పరాకాష్టకు చేరుకుంది. విశాలమైన డబుల్ రోడ్డును సైతం ఇసుక ట్రాక్టర్లు పూర్తిగా ఆక్రమించడంతో సాధారణ ప్రయాణికులు భయభ్రాంతులకు గురవుతున్నారు. ఏకకాలంలో సుమారు 60 కి పైగా ఇసుక ట్రాక్టర్లు రోడ్డుపై బారులు తీరి వెళ్తుండటంతో ద్విచక్ర వాహనదారులు బెంబేలెత్తిపోతున్నారు.**

**- ముదిగొండ, ప్రజా జ్యోతి**

వివరాల్లోకి వెళితే...
వనంవారి కిస్టాపురం గ్రామానికి చెందిన ఓ వ్యక్తి గ్రానైట్ సీలింగ్ పని నిమిత్తం తన ద్విచక్ర వాహనంపై ముదిగొండకు బయలుదేరాడు. ఆయన వనంవారి కిస్టాపురం దాటిన వెంటనే ఈ ఇసుక ట్రాక్టర్ల బీభత్సం ఎదురైంది. తెల్లవారుజామున 3 నుంచి 6 గంటల మధ్య సమయంలో ఈ ఘటన జరిగింది. అది డబుల్ రోడ్ అయినప్పటికీ, ట్రాక్టర్ల డ్రైవర్లు ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తున్నారు. రెండు దారుల్లోనూ అటు వైపు ఒక ట్రాక్టర్, ఇటు వైపు మరో ట్రాక్టర్ చొప్పున సమాంతరంగా నడుపుతూ రోడ్డును పూర్తిగా దిగ్బంధించారు. ఒకవైపు చీకటి, మరోవైపు వెనుక వస్తున్న ద్విచక్ర వాహనాలకు కనీసం పక్కకు తప్పుకోవడానికి (సైడ్) కూడా దారి ఇవ్వకుండా డ్రైవర్లు నిర్లక్ష్యంగా వ్యవహరించారు. హారన్ కొడుతున్నా ఏమాత్రం పట్టించుకోకుండా, రోడ్డు మొత్తం తమదే అన్నట్లుగా సాగుతున్న ఈ ట్రాక్టర్ల మధ్య సదరు వ్యక్తి తీవ్ర భయాందోళనలతో ప్రయాణించాల్సి వచ్చింది. అసలే తెల్లవారుజాము సమయం.. దానికి తోడు భారీగా ఇసుక లోడుతో, నిబంధనలను గాలికొదిలేసి సాగుతున్న ఈ ట్రాక్టర్ల కారణంగా ఏ క్షణంలో ఎలాంటి ప్రమాదం ముంచుకొస్తుందోనని వాహనదారులు వాపోతున్నారు. తెల్లవారుజామున గుట్టుచప్పుడు కాకుండా ట్రాక్టర్లు ఇంతలా బారులు తీరి డబుల్ రోడ్డును ఆక్రమిస్తున్నా అధికారుల పర్యవేక్షణ కరువైందన్న విమర్శలు స్థానికంగా బలంగా వినిపిస్తున్నాయి. సంబంధిత అధికారులు తక్షణమే స్పందించి తెల్లవారుజామున అడ్డగోలుగా సాగుతున్న ఇసుక ట్రాక్టర్ల రవాణాకు కళ్లెం వేయాలని, సామాన్య ప్రయాణికుల భద్రతకు భరోసా కల్పించాలని ప్రజలు కోరుతున్నారు.

## పాడి పశువుల కొనుగోలు ప్రక్రియ పారదర్శకంగా నిర్వహించాలి



**ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి** ఇందిరా మహిళా డెయిరీ పథకం అమలులో పరిపాలనా వ్యయాలను నియంత్రిస్తూ,నాణ్యత,పారదర్శకతకు అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలని జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ అధికారులను ఆదేశించారు.శుక్రవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో ఇందిరా మహిళా డెయిరీ పథకం అమలుపై నిర్వహించిన సమీక్షా సమావేశంలో జిల్లా కలెక్టర్ అధికారులకు పలు ఆదేశాలు జారీ చేశారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ మాట్లాడుతూ లబ్ధిదారుల జాబితా ఖరారైన వెంటనే సంబంధిత కార్పొరేషన్ల ద్వారా రుణాల మంజూరు ప్రక్రియను పూర్తి చేయాలని ఆదేశించారు. రుణాలు మంజూరైన వెంటనే ప్రభుత్వం నిర్దేశించిన మార్గదర్శకాల మేరకు పాడి పశువుల కొనుగోలు ప్రక్రియను చేపట్టాలని సూచించారు.పాడి పశువుల కొనుగోలు ప్రక్రియలో లబ్ధిదారుల భాగస్వామ్యం తప్పనిసరిగా ఉండాలని, లబ్ధిదారులు పరిశీలించి ఆమోదించిన పశువులనే కొనుగోలు చేయాలని స్పష్టం చేశారు.కొనుగోలు బృందంలో లబ్ధిదారులతో పాటు అనుభవజ్ఞులైన పశువైద్యులు,సంబంధిత అధికారులు మాత్రమే పాల్గొనేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు.ప్రతి వారం 25 మంది లబ్ధిదారులకు మొత్తం 50 పాడి పశువులను కొనుగోలు చేసే విధంగా కార్యాచరణ రూపొందించాలని కలెక్టర్ ఆదేశించారు. కొనుగోలు ప్రక్రియను వేగవంతంగా పూర్తి చేసే విధంగా చర్యలు చేపట్టాలని, అదే సమయంలో నాణ్యత విషయంలో ఎలాంటి రాజీ పడకూడదని స్పష్టం చేశారు.పరిపాలనా వ్యయాలను నియంత్రించడం అత్యంత ముఖ్యమని పేర్కొన్న కలెక్టర్, సాధారణ పశువుల కొనుగోళ్లకు అమలు చేస్తున్న పరిపాలనా వ్యయ విధానాన్నే ఇందిరా మహిళా డెయిరీ పథకం పశువుల కొనుగోలులోనూ అనుసరించాలని, పరిపాలనా వ్యయాలకు ఒక ప్రామాణిక విధానాన్ని రూపొందించి నిర్ణీత పరిమితికి మించి ఖర్చు చేయరాదని స్పష్టం చేశారు.లబ్ధిదారులకు నిర్వహించే శిక్షణ కార్యక్రమాల్లోనే పాడి పశువుల కొనుగోలు తేదీలు, కొనుగోలు విధానం, లబ్ధిదారుల బాధ్యతలు, అనుసరించాల్సిన నిబంధన లపై సమగ్ర అవగాహన కల్పించాలని అధికారులను ఆదేశించారు.పాడి పశువుల కొనుగోలు ప్రక్రియను పూర్తిగా నిబంధనల మేరకు నిర్వహించేందుకు ప్రామాణిక కార్యాచరణ విధానం (ఎస్ఓపీ)ని తక్షణమే ఖరారు చేయాలని కలెక్టర్ ఆదేశించారు. ప్రతి మండలంలో పాడి పశువుల కొనుగోలు ప్రక్రియను పర్యవేక్షించేందుకు ప్రత్యేక కమిటీని ఏర్పాటు చేయాలని సూచించారు. ఈ కమిటీ కొనుగోలు ప్రక్రియలో నాణ్యత,పారదర్శకత, ప్రభుత్వ మార్గదర్శకాల అమలును నిరంతరం పర్యవేక్షించాలని తెలిపారు.ఈ సమావేశంలో ట్రైనీ అసిస్టెంట్ కలెక్టర్ పరాస్ కుమార్, డిఆర్డిఓ శ్రీరామ్, జిల్లా బీసీ అభివృద్ధి అధికారిణి జి.జ్యోతి, ఎస్సీ కార్పొరేషన్ ఈడీ ఎం.డి. ముజాహిద్, జిల్లా పశు సంవర్ధక శాఖ అధికారి డాక్టర్ బి.పురంధర్,ఎంపీడీవోలు,ఏపీఎంలు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# మంత్రి శ్రీనివాసరెడ్డి పర్యటనను విజయవంతం చేయండి



**నేలకొండపల్లి, జూలై 17ప్రజా జ్యోతి:** మండలంలో రాష్ట్ర రెవిన్యూ, గృహా నిర్మాణ సమాచార శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి పర్యటన ను విజయవంతం చేయాలని మండల కాంగ్రెస్ అధ్యక్షుడు కొడాలి గోవిందరావు కోరారు. మండల కేంద్రంలో శుక్రవారం ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడారు...కోరట్లగూడెంలో సీసీ రోడ్ల కు శంఖుస్థాపన అనంతరం ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కులను పంపిణీ చేయనున్నట్లు తెలిపారు. కోనాయిగూడెం లో నూతనంగా నిర్మించనున్న బ్రిడ్జి కి శంఖుస్థాపన చేస్తారని పేర్కొన్నారు. సదాశివాపురం లో నూతనంగా నిర్మించిన పంచాయతీ భవనం ను ప్రారంభిస్తారని తెలిపారు. 'అనాసాగారం, గువ్వలగూడెం లో పలు కుటుంబాలను పరామర్శించున్నట్లు తెలిపారు.వంతెన పనులు పరిశీలన...మండలం లోని కోనాయిగూడెం పంచాయతీ పరిధిలోని నందిగామ బ్రాంచి కెనాల్ పై నూతనంగా వంతెన ను నిర్మించనున్నారు. ఆ వంతెన కు మంత్రి శ్రీనివాసరెడ్డి శంఖుస్థాపన చేయనున్నట్లు తెలిపారు. ఆ పనులను శుక్రవారం గ్రామ కాంగ్రెస్ కమిటి అధ్యక్షుడు పాకనాటి కన్నారెడ్డి, ప్రధాన కార్యదర్శి చెరుకుపల్లి రాజేష్ లు పరిశీలించారు. ఆరెగూడెం-కోనాయిగూడెం గ్రామాల మధ్య వారధిగా ఉన్న వంతెన కు శంఖుస్థాపన చేస్తున్నట్లు తెలిపారు. ఆరెగూడెం, కోనాయిగూడెం. ఆచార్లగూడెం ప్రజలు మంత్రి కి రుణపడి ఉంటారని పేర్కొన్నారు. మంత్రి పర్యటన ను విజయవంతం చేయాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో కొత్తపల్లి వీరమ్మ, చెరుకుపల్లి వెంకటమ్మ, మేకల వెంకటేశ్వర్లు, కుమ్మరి నాగమణి, ఆనం వెంకటరెడ్డి, వడ్లమూడి నరసయ్య, మేకల ఆర్జున్, బోయిన కొండలు, తోట సురేష్, మందడి నాగశ్రీను, వుల్లోజి ప్రభుదాసు, కర్ల ఆశోక్, కొత్తపల్లి నవీన్ తదితరులు పాల్గొన్నారు.

## బడిబాట లక్ష్యం చేరుకోవాలి 20 నుంచి ఉపాధ్యాయుల కు శిక్షణ



**నేలకొండపల్లి, జూలై 17 ప్రజా జ్యోతి:** బడి బాట లక్ష్యాలను ప్రభుత్వం లక్ష్యం ను చేరుకోవాలని నేలకొండపల్లి మండల విద్యాశాఖాధికారి బీ.చలపతిరావు సూచించారు. మండల విద్యా వనరుల కేంద్రంలో శుక్రవారం ప్రీ ప్రైమరీ పాఠశాల ప్రధానోపాధ్యాయుల సమావేశం ను నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు...బడిబాట కార్యక్రమంలో భాగంగా మండలం కు 3,090 మంది విద్యార్థుల సంఖ్య ఉండాలన్నారు. ఇప్పటి వరకు 2,892 మందితో 94 శాతం చేరుకున్నట్లు తెలిపారు. అందరు సమన్వయంతో నూరు శాతం ప్రభుత్వం టార్గెట్ ను దాటాలని సూచించారు. 50 శాతం దాటని పాఠశాలలపై ప్రత్యేక దృష్టి సారించాలని అందుకు కార్యచరణ .ను రూపొందించినట్లు తెలిపారు. వంద శాతం లక్ష్యం చేరుకుని మండలం జిల్లాలోనే ఆదర్శంగా నిలవాలని సూచించారు. ఈ నెల 20 నుంచి ఉపాధ్యాయులకు శిక్షణ తరగతులు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. రెండు బృందాలకు మూడు రోజుల చొప్పున శిక్షణ ఇవ్వనున్నట్లు తెలిపారు. ఈ సమావేశంలో ప్రభుత్వ పాఠశాల ప్రధానోపాధ్యాయులు కోటేశ్వరరావు, జీ.నాగేశ్వరరావు, రామారావు పాల్గొన్నారు.

## ఎస్ ఐ ఆర్ కార్యక్రమం పై అవగాహన కల్పించిన మాజీ ఎమ్మెల్యే సండ్ర





**వేంసూర్ జులై 17 ప్రజా జ్యోతి** ఒకే పౌరుడు ఒకే ఓటు ఉండాలని నిబంధనలతో పనిచేస్తున్నటువంటి సర్ కార్యక్రమం లో ఓటు హక్కును ఉపయోగించిన ప్రతి ఒక్కరు ఓటును కాపాడుకొని బాధ్యత కలిగి ఉండాలని అందరికీ సమాన ఓటు కల్పించిన ఉద్దేశంతో పనిచేస్తున్నటువంటి కార్యక్రమం సర్ దీని గురించి మరింత అవగాహన పెంచేందుకు సత్తుపల్లి మాజీ శాసనసభ్యులు సండ్ర వెంకట వీరయ్య మండలంలోని మర్లపాడు గ్రామంలో కార్యకర్తలు మీటింగులో అవగాహన కల్పించారు కార్యకర్తలు ప్రతి గ్రామంలో పనిచేయాలని ప్రతి ఒక్కరికి అవగాహన కల్పించి ఈ కార్యక్రమానికి కృషి చేయాలని ప్రతి ఒక్కరూ ఎవరైతే దీనిమీద అవగాహన లేక సతమవుతున్న ప్రజలు ఉన్నారో వారందరికీ కూడా ఇంటింటికి వెళ్లి దగ్గరుండి ఎస్ ఐ ఆర్ కార్యక్రమం గురించి చెప్పి వారి యొక్క ఓటు చోరీ అవకుండా కాపాడుకునే బాధ్యతలు కార్యకర్తలు తీసుకొని వాటికోసం కృషి చేయాలని ఈరోజు మీటింగ్లో సండ్ర చెప్పారు అలాగనే రానున్నది మన ప్రభుత్వమే కాబట్టి రేపటి మంచి రోజులు ఉన్నాయి కార్యకర్తలు పని చేయాలి కష్టపడి పనిచేస్తే ఆ భవిష్యత్తులో మనందరికీ మంచి రోజులు వస్తాయని ఆయన చెప్పాడు మరి ముఖ్యంగా అనేక చోట్ల ఓటు చోరీ జరుగుతుంది కాబట్టి ఆ ఓటు చోరీ అనేది జరగకుండా సర్ కార్యక్రమం చాలా ప్రాముఖ్యమైనది కాబట్టి ఆ కార్యక్రమంలో ప్రతి ఒక్కరు పనిచేసి దిశా నిర్దేశం చేయాలని ప్రతి ఒక్కరికి అవగాహన కల్పించారు.

## వానమ్మ ఒక్కసారి వచ్చిపోవమ్మా

- రైతులు ఆందోళన వర్షం కోసం ఎదురుచూపులు



**వేంసూరు జూలై 17 ప్రజా జ్యోతి** జులై నెల సగం మాసం పూర్తయింది పూర్తిగా వర్షాకాలం ఉండవలసిన నెల ఎండ తాపంతో దద్దరిల్లిపోతుంది ఇది ఎండాకాలం వానకాలమా నెట్టుగా ఉంది జూన్లో అడపాతడప కురిసిన వర్షాలకు రైతులు దుక్కు తీయించుకొని నార్లు పోసుకున్నారు కొంతమంది కరేతలు జల్లుకున్నారు వాస్తవానికి ఈ నెలలో నాట్లు పూర్తి కావాల్సిన సమయం ఉంది అయినా గాని ఇప్పటివరకు వర్షాలు లేక రైతులు ఆందోళన ఉన్నారు పోసుకున్న నార్లు పూర్తిగా మాడిపోయాయి ఎండకు ఎండిపోతున్నాయి పొలాలని దుక్కు దున్నే ఉన్నాయి వర్షం కోసం రైతులు ఎదురుచూస్తున్నారు కానీ ఆకాశం నుండి ఒక చుక్క నీటి కూడా కిందకు రావటం లేదు సీజన్ మొత్తం పూర్తయిపోతుంది వర్షాలు లేక రైతులు ఏం చేయాలో అర్థంకాని పరిస్థితి ఉంది వర్షాల కోసం రైతులు ఎదురుచూపులు వేసిన నారులు ఏం చేయాలో అర్థంకాని పరిస్థితి ఇంకొక 15 రోజులు ఇలాగే ఉంటే పూర్తిగా సీజన్ పూర్తవుతుంది బోర్ ఉన్నవారు అక్కడక్కడ చేదురు ముదురుగా నాట్లు వేస్తున్నారు నిన్న మొన్న గోదావరి జలాలు మండలం తాకాయి ఆ జలాల ద్వారాకైనా చెరువులు నిండితే దాని ద్వారా కూడా పంటలు వేసుకునే అవకాశం ఉన్నదని రైతులు ఎదురు చూస్తున్నారు మొత్తానికి ఏది ఏమైనా ఆకాశం నుండి వచ్చే వర్షాన్ని బట్టి ఇక్కడ పంటలు వేసే అవకాశం ఉంది కాబట్టి రైతులు అందరూ వానమ్మ వానమ్మ ఒకసారి వచ్చి పోమంటూ ఎదురుచూస్తున్నారు.

## ముటాపురం చెరువు చేపల వేలం

- రూ.2.5 లక్షలకు వేలంలో దక్కించుకున్న వాసు



**నేలకొండపల్లి, జూలై 17 ప్రజా జ్యోతి :** మండలం లోని ముటాపురం గ్రామంలోని చెరువులో చేపల వేలం పాట నిర్వహించారు. గ్రామం లో శుక్రవారం వాటాదారుల సమక్షంలో వేలం పాట నిర్వహించారు. 2027 మృగశిర కార్తె వరకు చేపలు వేలంపాట దారుకు హక్కు కల్పించే విధంగా వేలం పాట నిర్వహించారు. ఈ వేలం పాటలో గ్రామానికి చెందిన బెల్లం వాసు 2.5 లక్షల కు వేలం పాటలో చెరువు లోని చేపల ను దక్కించుకున్నారు. మొదట విడతగా రూ.62,500 నగదు ను వాటాదారులకు చెల్లించారు. మిగతా సొమ్మును చేపల వేట కు ముందే చెల్లించే విధంగా ఒప్పందం చేసుకున్నారు. రూ.40 వేల విలువైన చేప పిల్లలు ఉచితంగా వచ్చినందున్న ఆ నగదు ను స్థానిక రామాలయం అభివృద్ధి కోరకు కమిటికి అందించారు." అందుకు కృషి చేసిన భాగం హనుమంతరావు ను కమిటి ప్రత్యేకంగా అభినందించారు. ఈ వేలం పాటలో సర్పంచ్ రామారావు, కమిటి ప్రతినిధులు శేఖర్రావు, బెల్లం పుల్లయ్య, బీ.రామోహ్మన్రావు తదితరులు పాల్గొన్నారు. వేలం పాటలో చెరువు చేపలను దక్కించుకున్న వాసు ను పాలేరు డివిజన్ కాంగ్రెస్ నాయకుడు రావెళ్ల కృష్ణారావు అభినందించారు.

## నరసింహపురం నూతన గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులుగా వడ్డే కృష్ణమూర్తి



**చింతకాని జులై 17 ప్రజాజ్యోతి** :తెలంగాణ రాష్ట్ర పిసిసి అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ మరియు ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క. జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నూతి సత్యనారాయణ.మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కన్నెబోయిన బోయిన గోపి యాదవ్ ఆదేశాల మేరకు. మండల పరిధిలోని నరసింహ పురం గ్రామంలో జోన్ ఇంచార్జ్ కొప్పుల గోవిందరావు సమక్షంలో గ్రామ కాంగ్రెస్ పార్టీ నూతన కమిటీ ని ఎన్నుకోవడం జరిగింది ఈ కమిటీలో నూతన గ్రామ శాఖ అధ్యక్షులుగా వడ్డే కృష్ణమూర్తి ని ఎన్నుకున్నారు.గ్రామ సర్పంచ్ లోయ ఉపేందర్,సీనియర్ కాంగ్రెస్ నాయకులు నన్నాక శ్రీనివాసరావు,లోయ గోపి, జక్కుల ఉపేందర్, కర్రి వెంకటేశ్వర్లు,మట్టి అంజి, నాటురాయి వెంకటరావు, లంజపల్లి శీను,దొడ్డ అచ్చయ్య, జాల ముత్తయ్య తదితరులు పాల్గొన్నారు.

## కిష్టారం అంబేద్కర్ నగర్ లో ప్రత్యేక వైద్య శిబిరం

**సత్తుపల్లి జులై17(ప్రజా జ్యోతి )** మండల పరిధిలోని కిష్టారం గ్రామం లో గల అంబేద్కర్ నగర్ కాలనీలో వాతావరణ మార్పుల కారణంగా సంక్రమించే వ్యాధుల దృష్ట్యా గ్రామ ఎం.ఎల్.హెచ్.పి నర్సింగ్ వైద్యురాలు ప్రసన్న ఆధ్వర్యంలో శుక్రవారం మెడికల్ క్యాంపు నిర్వహించారు. ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన వైద్య శిబిరంలో జ్వరాలు, రక్తహీనత, షుగర్ వ్యాధులు ఉన్నవారికి రక్త పరీక్షలు నిర్వహించి తగిన మందులను అందించారు. వృద్ధులకు బిపి పరీక్షలు నిర్వహించి,నెలవారి మందులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ప్రసన్న మాట్లాడుతూ వర్షాకాలం సమీపిస్తుండడంతో గ్రామస్తులు అప్రమత్తంగా ఉండాలని అన్నారు. పరిసరాలను శుభ్రంగా ఉంచుకొని,దోమల బారిన పడకుండా జాగ్రత్త వహించాలని, రెండు రోజులకు మించి జ్వరం వస్తే వెంటనే వైద్యశాలను సంప్రదించి,రక్త పరీక్షలు చేయించుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఏ.ఎన్.ఎం లు బేగం, సుమతి, ఆశా కార్యకర్తలు సుజాత, చిలకమ్మా తదితరులు పాల్గొన్నారు.



## రేషన్ కార్డుదారులు జులై 31 లోగా ఈకేవైసీ ప్రక్రియను పూర్తి చేయాలి

- డిసిఎస్ఓ మల్లికార్జున బాబు

**ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి** జిల్లాలోని రేషన్ కార్డుదారులు రేషన్ కార్డులో నమోదైన ప్రతి కుటుంబ సభ్యులు తమకు కేటాయించిన చౌక ధరల దుకాణానికి వెళ్లి జూలై 31 లోగా బయోమెట్రిక్ ఈ-కేవైసీ పూర్తి చేయాలని జిల్లా పౌర సరఫరాల అధికారి మల్లికార్జున బాబు శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు.జిల్లాలోని కొన్ని రేషన్ కార్డులలో ఒకరు లేదా ఇద్దరు సభ్యులు మాత్రమే ఈ-కేవైసీ పూర్తి చేయగా, మిగిలిన వారు ఇంకా ఈ-కేవైసీ చేయించుకోలేదని గుర్తించినట్లు,ప్రభుత్వ పథకాల ప్రయోజనాలు నిరంతరాయంగా అందేందుకు ప్రతి కుటుంబ సభ్యుడి ఈ-కేవైసీ తప్పనిసరి అని, సందేహాలు ఉంటే సంబంధిత చౌక ధరల దుకాణం లేదా మండల పౌర సరఫరాల అధికారులను సంప్రదించాలని జిల్లా పౌర సరఫరాల అధికారి ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

# నీటి లభ్యతను బట్టి పంటలను మార్చుకోవాలి

- ఆరుతడి పంటలపై దృష్టి సారించాలి
- తక్కువ పెట్టుబడితో ఎక్కువ లాభాలు వచ్చే పంటలను ఎంచుకోవాలి
- మండల వ్యవసాయ శాఖ అధికారి పసునూరి వినయ్ కుమార్



**బోనకల్, జూలై 17(ప్రజా జ్యోతి):** ప్రస్తుత వర్షభావ పరిస్థితులు, భూగర్భ జలాల క్షీణతను దృష్టిలో ఉంచుకొని రైతులు వరి, మిర్చి సాగుకు ప్రత్యామ్నాయంగా ఆరుతడి పంటల సాగు వైపు మొగ్గు చూపాలని బోనకల్ మండల వ్యవసాయ అధికారి పసునూరి వినయ్ కుమార్ పేర్కొన్నారు.బోనకల్ మండలంలో ఎక్కువగా రాపల్లి, కలకోట, పెదబీరవల్లి, మోటమర్రి, నారాయణపురం గ్రామాల్లో వరి సాగు చేస్తున్నారు కావునా ఎల్ నినో ద్వారా వర్షాభావం ఏర్పడే అవకాశం ఉంది కావున పంటల సరళిని మార్చి తక్కువ వ్యవధిలో గల పంటలను వేసుకోవాలన్నారు.శుక్రవారం మండల పరిధిలోని రాపల్లి గ్రామంలో రైతులకు ప్రత్యేక అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా మండల వ్యవసాయ అధికారి పసునూరి వినయ్ కుమార్ మాట్లాడుతూ... వర్షపాతం తక్కువగా ఉన్న తరుణంలో నీటి లభ్యతను బట్టి రైతులు తమ పంటల ప్రణాళికను మార్చుకోవాలన్నారు. వరికి బదులుగా తక్కువ నీటితో , తక్కువ పెట్టుబడితో ఎక్కువ లాభాలు అందించే ఆరుతడి పంటలైన పెసర, కంది ,మినుములు, నువ్వులు ,కొర్రలు జొన్నలు ,వంటి పంటలను సాగు చేయాలని సూచించారు. అదేవిధంగా రైతుల పొలాల్లో నీటినిల్వ సామర్థ్యాన్ని పెంచేందుకు ప్రభుత్వం నూరు శాతం సబ్సిడీతో పంట కుంటలను ఏర్పాటు చేస్తుందని తెలిపారు. ఈ కుంటల ద్వారా వర్షపు నీటిని నిలువ చేసుకొని పంటలకు అవసరమైన సమయంలో వాడుకోవచ్చని ,తద్వారా భూగర్భ జలాల మట్టం కూడా పెరుగుతుందని వివరించారు.ఈ కార్యక్రమంలో వ్యవసాయ విస్తరణ అధికారి ఎస్కే హుస్సేన్ సాహెబ్, సొసైటీ ఛైర్మన్ నాగేశ్వరరావు, రైతులు పుల్లారావు, వెంకటేశ్వర్లు, జనార్ధన్, ప్రసాద్, నరసింహారావు తదితరులు పాల్గొన్నారు.

# న్యూ లక్ష్మీపురం కేజీబీవీలో ఖాళీ సీట్ల భర్తీకి దరఖాస్తుల ఆహ్వానం



**ముదిగొండ జూలై 17 (ప్రజా జ్యోతి )** ఖమ్మం జిల్లా విద్యాశాఖాధికారి (డి ఈ ఓ ) ఉత్తర్వుల ప్ర కారం, ముదిగొండ మం డల పరిధి లోని న్యూ ల క్ష్మీపురం కస్తూర్బా గాం ధీ బాలికల విద్యాలయం (కేజీబీవీ )నందు ఇంగ్లీష్ మీడియంలో వివి ధ తరగతుల్లో ఖాళీగా ఉన్న సీట్లను భర్తీ చేయుటకు అర్హులైన బాలికల నుండి దరఖాస్తులు కోరుతున్నట్లు విద్యాలయం స్పెషల్ ఆఫీసర్ (ఎస్ ఓ ) బండారు ఇందిరా శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. ప్ర స్తుతం ఈ విద్యాలయంలో 6వ తరగతిలో 05 సీట్లు, 7వ తరగతిలో 05 సీట్లు, మరియు ఇంటర్మీడియట్ ప్రథమ సంవత్సరం (ఎంపీసీ )నందు 05 సీట్లు ఖాళీగా అందుబాటులో ఉన్నాయని, అర్హత గల విద్యార్థినులు ఈ సువర్ణ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆమె కోరారు. మా విద్యాలయంలో చేరిన విద్యార్థినులకు కార్పొరేట్ స్థాయి నాణ్యమైన విద్యతో పాటు పూర్తి సురక్షితమైన వసతి గృహ సదుపాయం, మెనూ ప్రకారం ప్రతిరోజు రుచికరమైన పౌష్టికాహా రం, ఉచితంగా పాఠ్యపుస్తకాలు, నోట్ పుస్తకాలు, స్కూల్ బ్యాగులు మరియు యూనిఫార్ములు ప్రభుత్వం తరఫున కల్పించబడ్డాయని పేర్కొన్నారు. మహిళా సిబ్బంది పర్యవేక్షణలో అత్యుత్తమ భద్రతతో పాటు విద్యార్థినులలో సేవాభా వం, క్రమశిక్షణ, నాయకత్వ లక్షణాలను పెంపొందించడానికి ప్రత్యేకంగా 'స్కౌట్స్ & గైడ్స్' యూనిట్ కూడా అందుబాటులో ఉందని తెలిపారు. ఆసక్తి కలిగిన తల్లిదండ్రులు వెంటనే పాఠశాల పనిదినములలో అవసరమైన ధృవీకరణ పత్రాలతో న్యూ లక్ష్మీపురం కేజీబీవీ విద్యాలయాన్ని నేరుగా సందర్శించి దరఖాస్తులు సమర్పించవలసిందిగా స్పెషల్ ఆఫీసర్ బండారు ఇందిరా సూ చించారు. మరిన్ని వివరాలకు ఫోన్ నంబర్ 7981924151 నందు సంప్రదించగలరని కోరారు.

# నిరుపేద కుటుంబానికి అండగా నిలిచిన డిప్యూటీ సీఎం

- ఐదు లక్షల ఎల్ఓసి మంజూరుచేసిన ఉప ముఖ్యమంత్రి







**చింతకాని జులై 17 ప్రజాజ్యోతి :** మండలంలోని జగన్నాధపురం గ్రామానికి చెందిన పాశం గోపి కొంతకాలంగా తీవ్ర అనారోగ్యంతో బాధపడుతూ మెరుగైన వైద్యం కోసం హైదరాబాద్‌లోని నిమ్స్ ఆసుపత్రిని ఆశ్రయించారు. వైద్య పరీక్షల అనంతరం ఆయనకు అత్యవసర చికిత్స అవసరమని, ఇందుకు సుమారు రూ.5 లక్షల వరకు వ్యయం అవుతుందని వైద్యులు కుటుంబ సభ్యులకు తెలియజేశారు. ఇప్పటికే ఆర్థికంగా వెనుకబడిన కుటుంబానికి చెందిన పాశం గోపి చికిత్స ఖర్చులు భరించే పరిస్థితి లేక తీవ్ర ఆందోళనకు గురయ్యారు.ఈ క్లిష్ట సమయంలో జగన్నాధపురం గ్రామానికి చెందిన మత్కేపల్లి మార్కెట్ కమిటీ డైరెక్టర్ బందెల నాగార్జున, గ్రామ సర్పంచ్ తాళ్లూరి స్వప్నతో పాటు స్థానిక కాంగ్రెస్ నాయకులు బాధిత కుటుంబాన్ని పరామర్శించి వారి పరిస్థితిని తెలుసుకున్నారు. అనంతరం ఈ విషయాన్ని వెంటనే స్థానిక ఎమ్మెల్యే, తెలంగాణ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క దృష్టికి తీసుకెళ్లారు.విషయం తెలుసుకున్న వెంటనే స్పందించిన ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క,బాధితుడి ఆరోగ్య పరిస్థితి, కుటుంబ ఆర్థిక స్థితిగతులను పరిశీలించి ఎలాంటి జాప్యం లేకుండా రూ.5 లక్షల విలువైన ఎల్ఓ (లెటర్ అఫ్ క్రెడిట్ ) మంజూరు చే యించారు. దీంతో పాశం గోపికి నిమ్స్ ఆసుపత్రిలో చికిత్స కొనసాగేందుకు మార్గం సుగమమైంది. ప్రభుత్వ సహాయం అందడంతో కుటుంబ సభ్యులు ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలిపారు.ఈ సందర్భంగా పాశం గోపి కుటుంబ సభ్యులు మాట్లాడుతూ, అ త్యంత క్లిష్ట సమయంలో తమ కుటుంబానికి ఆర్థిక భరోసా కల్పించి ప్రాణాలను కాపాడేందుకు సహకరించిన ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్కకు హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు. ప్రజల ఆరోగ్యం, సంక్షేమాన్ని అత్యంత ప్రాధాన్యంగా భావి స్తూ ఆపదలో ఉన్న ప్రతి కుటుంబానికి అండగా నిలుస్తున్న భట్టి విక్రమార్క సేవలు చిరస్మరణీయమని వారు పేర్కొన్నారు.ప్రజల సమస్యలను వినడమే కాకుండా,వాటికి తక్షణ పరిష్కారం చూపే నాయకత్వం భట్టి విక్రమార్కదేనని స్థానిక ప్రజలు అభిప్రాయపడుతున్నారు. ముఖ్యంగా పేద కుటుంబాల కు ముఖ్యమంత్రి రిలీఫ్ ఫండ్, ఎల్ఓసీ లు తదితర సంక్షేమ పథకాల ద్వారా అ వసరమైన వైద్య సహాయాన్ని అంది స్తూ ఎన్నో కుటుంబాల్లో ఆశాకిరణం గా నిలుస్తున్నారని కొనియాడుతున్నారు.

# ఆడపిల్లల అక్రమ రవాణాను అరికట్టాలి

- ప్రభుత్వ కళాశాల ప్రిన్సిపాల్ లింగమనేని నళిని శ్రీ
- అక్రమ రవాణా నివారణలో యువత కీలక పాత్ర పోషించాలి
- ప్రజ్వల సంస్థ సమన్వయకర్త సురేష్ కుమార్
- జాతీయ సేవా సమితి, ప్రజ్వల సంస్థ ఆధ్వర్యంలో బాల బాలికల అక్రమ రవాణా పై అవగాహన సదస్సు







**బోనకల్, జూలై 17 (ప్రజా జ్యోతి):** మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల నందు జాతీయ సేవా సమితి, ప్రజ్వల సంస్థ ఆధ్వర్యంలో శుక్రవారం బాల బాలికలకు ఆడపిల్లల అక్రమ రవాణా పై అవగాహనా కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ నళిని శ్రీ మాట్లాడుతూ... నేటి బాలలే రేపటి పౌరులు అని, వారిని కాపాడుకోవడం మన అందరి బాధ్యత అని అన్నారు. ముఖ్యంగా యువత అక్రమ రవాణా, సైబర్ ట్రాఫికింగ్ పై అవగాహనా పెంచుకుని మంచి సమాజాన్ని నిర్మించడం లో ప్రముఖ పాత్ర పోశించాలనీ తెలిపారు. తెలిసి తెలియని వయసులో యువత చెడు దారిలో వెళ్తూ, జీవితాన్ని నాశనం చేసుకుంటున్నారనీ, మొబైల్ ఫోన్, చెడు సహవాసాలు చేయడం ద్వారా అనైతిక కార్యక్రమాలకు అలవాటుపడుతున్నారన్నారు. ఇలాంటి అవగాహనా కార్యక్రమం ల ద్వారా అవగాహనా పెంచుకుని అప్రమతంగా ఉండాలని అన్నారు. జోనథన్ స్టూడెంట్ కౌన్సిలర్ మాట్లాడుతూ...అక్రమ రవాణా అనేది ప్రపంచ వ్యాప్తంగా అతి పెద్ద నేరంగా ఉన్నదని, ఉద్యోగం సినిమా అవకాశలు, ప్రేమ పెళ్లి లాంటి వాటి ద్వారా మోసాలు చేసి వారిని శారీరకంగా ఉపయోగించుకుంటున్నారన్నారు. విద్యార్థులు అప్రమతంగా ఉండి మంచి జీవితాన్ని అనుభవించాలి అన్నారు. యుక్త వయసులో పిల్లలను, వారి ప్రవర్తనను తల్లి తండ్రులు గమనిస్తూ ఉండాలని ఏదైన సమస్యలో ఉన్నట్లు గమనిస్తే వెంటనే సంబంధిత అధికారి లేదా స్వచ్చంద సంస్థ సిబ్బందిని సంప్రదించాలని అన్నారు. ప్రజ్వల సమన్వయకర్త సురేష్ కుమార్ మాట్లాడు తూ... ప్రజ్వల స్వచ్చంద సంస్థ వ్యవస్థాపకులు పద్మశ్రీ అవార్డు గ్రహిత సునీత కృష్ణన్ ఆధ్వర్యంలో ఇప్పటివరకు 34500 మంది అమ్మాయిలను చిన్న పిల్లలను కాపాడడం జరిగిందన్నారు. ముఖ్యంగా యువత ఆల్కహాల్ సేవించడం, అస్లీల చిత్రాలు చూడడం ద్వార చెడు దారిలో పయనిస్తూ జీవితాన్ని నాశనం చేయనుకుంటున్నారన్నారు. వీటి నిర్మూలనకు ప్రజ్వల స్వచ్చంద సంస్థ జిల్లా విద్యాశాఖ ద్వారా అవగాహనా కార్యక్రమాలను బాలబాలికలకు నిర్వహిస్తుందni అన్నారు. మనం అందరం కలిసి కట్టుగా దీనిపై పోరాటం చేయాలనీ, విద్యార్థుల భవిష్యత్ కాపాడాలని దీని కొరకు విద్యార్థులు సైబర్ ట్రాఫికింగ్, అక్రమ రవాణా అంశాలపై అవగాహనా కలిగి ఉండాలని తెలిపారు. వీటి బారిన పడినట్లు గ్రహిస్తే వెంటనే 100 పోలీస్ కి గాని, 1930 సైబర్ ట్రాఫికింగ్ టోల్ ఫ్రీ నంబర్స్ ను సంప్రదించాలి అని సూచించారు. పిల్లలు ప్రమాదంలో ఉంటే 1098, మహిళలు ప్రమాదంలో ఉంటే 181, సైబర్ సంబంధిత ప్రమాదంలో ఉంటే 1930 నెంబర్ లను సంప్రదించాలని అన్నారు. లఘు చిత్రాలు, పవర్ పాయింట్ ప్రెసెంటేషన్ ద్వారా అవగాహనా కల్పించడం జరిగిందన్నారు.ముఖ్యంగా యువతులకు ఉద్యోగం సినిమా అవకాశాలు, డబ్బు ఆశ చూపి, వేరే ప్రాంతాలకు తరలించి అసాంగిక కార్యక్రమాలకు వినియోగిస్తున్నారనీ, దీన్ని నివారించడానికి యువత అవగాహనా పెంచుకొని సమస్య లు ఎదురైనప్పుడు పోలీస్, షీ టీం లను సంప్రదించాలని అన్నారు.ఈ కార్యక్రమం లో ప్రజ్వల సిబ్బంది భూపాల్, హరీష్, కళాశాల స్టూడెంట్ కౌన్సిలర్ జోనతాన్ బాబు , ఎన్ ఎస్ ఎస్ ప్రోగ్రాం కోఆర్డినేటర్ అంతోటి. తిరుపతి రావు, లెక్చరర్లు రాజేందర్ కుమార్, లక్ష్మి కాంతం, పద్మావతి, రామకృష్ణ, రమేష్, రాజేందర్, ప్రియకుమార్ రెడ్డి, మురళి కృష్ణ, యశోద, శాంతి ప్రియా, లైబ్రరియన్ మోహన్, సీనియర్ అసిస్టెంట్ మధార్, జశ్వంత్, బుజ్జమ్మ, అరుణ విద్యార్ధి విద్యార్థినులు పాల్గొన్నారు.

# తిరుమలాపురంలో ఎన్ సీడీ ఉచిత వైద్య శిబిరం కార్యక్రమం

- పాల్గొన్న సర్పంచ్ చాపలమడుగు వీరబాబు, డాక్టర్ సుప్రియ

**చింతకాని, జూలై 17 ప్రజాజ్యోతి :** చింతకాని మండల పరిధిలోని తిరుమలాపురం గ్రామపంచాయతీ కార్యాలయంలో నాన్-కమ్యూనికేబుల్ డిసీజెస్ (ఎన్ సి డి ) కార్యక్రమంలో భాగంగా ఉచిత వైద్య పరీక్షల శిబిరాన్ని శుక్రవారం నిర్వహించారు.ఈ వైద్య శిబిరాన్ని గ్రామ సర్పంచ్ చాపలమడుగు వీరబాబు మరియు డాక్టర్ సుప్రియ ముఖ్య అతిథులుగా పాల్గొని ప్రారంభించారు.ఈ సందర్భంగా గ్రామ ప్రజలకు రక్తపోటు (బీపీ), మధుమేహం (షుగర్), గుండె సంబంధిత వ్యాధులు, ఇతర దీర్ఘకాలిక వ్యాధుల గుర్తింపునకు ఉచితంగా ఆరోగ్య పరీక్షలు నిర్వహించి, అవసరమైన వారికి వైద్య సలహాలు అందించారు.డాక్టర్ సుప్రియ మాట్లాడుతూ, 30 సంవత్సరాలు పైబడిన ప్రతి ఒక్కరూ క్రమం తప్పకుండా ఎన్ సీడీ ఆరోగ్య పరీక్షలు చేయించుకోవాలని, వ్యాధులను ప్రారంభ దశలోనే గుర్తించడం ద్వారా తీవ్రమైన ఆరోగ్య సమస్యలను నివారించవచ్చని తెలిపారు.గ్రామ సర్పంచ్ చాపలమడుగు వీరబాబు మాట్లాడుతూ, ప్రభుత్వం అందిస్తున్న ఉచిత ఆరోగ్య సేవలను గ్రామ ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని, ప్రతి ఒక్కరూ ఆరోగ్య పరీక్షలు చేయించుకుని ఆరోగ్యంగా జీవించాలని కోరారు.ఈ కార్యక్రమంలో గ్రామపంచాయతీ కార్యదర్శి ఉమారాణి, ఏఎన్ ఎం బానోత్ రాజ్యం, ఆశా వర్కర్ చాపలమడుగు రాణి, గ్రామపంచాయతీ సిబ్బంది మరియు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# హరితహారం పర్యావరణ పరిరక్షణ కార్యక్రమంలో యూత్ కాంగ్రెస్

**ముఖ్య అతిథిగా పాల్గొన్న మార్కెట్ చైర్మన్ బైరు హరినాథ్ బాబు...**





**ఖమ్మం రూరల్ ప్రజా జ్యోతి:** పర్యావరణ పరిరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత అని, భావితరాలకు పచ్చని ప్రకృతిని అందించేందుకు ప్రతి ఒక్కరూ మొక్కలు నాటి వాటిని సంరక్షించాలని ఏదులాపురం మున్సిపాలిటీ 13వ వార్డులో నిర్వహించిన హరితహారం కార్యక్రమం ద్వారా యూత్ కాంగ్రెస్ కమిటీ పిలుపునిచ్చింది. ఏదులాపురం మున్సిపాలిటీ 13వ వార్డులో వార్డ్ కౌన్సిలర్ బైరు కోటేశ్వరరావు మరియు యూత్ కాంగ్రెస్ కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించిన హరితహారం కార్యక్రమంలో మొక్కలు నాటి పర్యావరణ పరిరక్షణపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా మద్దులపల్లి మార్కెట్ కమిటీ చైర్మన్ బైరు హరినాథ్ బాబు పాల్గొని మొక్కలు నాటారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, వాతావరణ మార్పులు, పెరుగుతున్న కాలుష్యాన్ని తగ్గించడంలో మొక్కలే ప్రధాన పాత్ర పోషిస్తాయని, ప్రతి కుటుంబం కనీసం ఒక మొక్కను నాటి దానిని సంరక్షించాలని కోరారు. మొక్కలు మనకు ప్రాణవాయువును అందించడమే కాకుండా ప్రకృతి సమతుల్యతను కాపాడతాయని, పచ్చదనం పెంపొందించడం ద్వారా ఆరోగ్యకరమైన సమాజాన్ని నిర్మించవచ్చని తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక ముఖ్య నాయకులు గోగుల శ్రీనివాసరావు , బైరు ఉపేందర్, కాసిబోయిన శ్రీనివాస రావు , సోమ సత్యనారాయణ , షేక్ యాసిన్ , షేక్ నజీరుద్దీన్ , గంగిశెట్టి కొండలరావు , షేక్ మౌలాలి , దంతాల ఉదయ్ కుమార్ , షేక్ రజియా , షేక్ సైదులు , యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు కాసిబోయిన నవీన్ , మైనారిటీ యూత్ అధ్యక్షులు షేక్ అంజద్ , ఆర్గనైజర్ అనుముల కార్తిక్ , ఉపాధ్యక్షులు సంపంగి రాజా , సెక్రటరీ ఏపూరి సైదులు , అలాగే స్థానిక ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని మొక్కలు నాటి హరితహారం కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# ప్రత్యామ్నాయ పంటల సాగుపై రైతులకు విస్తృత అవగాహన కల్పించాలి

**జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్**

**ఎల్నీనో దృష్ట్యా వరి సాగు విస్తీర్ణాన్ని తగ్గించేలా అధికారులు కార్యాచరణ**

**కూరగాయల అవసరాలను దృష్టిలో పెట్టుకుని సాగు విస్తీర్ణాన్ని పెంచాలి**

**ప్రతి ఏఈఓ కనీసం 50 ఎకరాల చొప్పున కూరగాయలు, పప్పు ధాన్యాలు, చిరు ధాన్యాల సాగుకు రైతులను ప్రోత్సహించాలి**



**ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి** ప్రస్తుత సీజన్‌లో వర్షాభావ పరిస్థితులను దృష్టిలో ఉంచుకుని రైతులకు ప్రత్యామ్నాయ పంటల సాగుపై విస్తృత అవగాహన కల్పించాలని జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ వ్యవసాయ శాఖ అధికారులను ఆదేశించారు. శుక్రవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో వ్యవసాయ, ఉద్యానవన, మత్స్యశాఖ తదితర అనుబంధ శాఖల అధికారులతో ప్రత్యామ్నాయ పంటల సాగుపై నిర్వహించిన సమీక్ష సమావేశంలో జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ అధికారులకు పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ మాట్లాడుతూ ఈ సీజన్‌లో సాధారణం కంటే తక్కువ వర్షపాతం నమోదవుతోందని, భూగర్భ జలాలు క్రమంగా తగ్గుతున్నాయని, చెరువుల్లో కూడా తగినంత నీటి నిల్వలు లేవని అన్నారు. ఈ పరిస్థితుల్లో అధిక నీటి అవసరమయ్యే వరి, పత్తి వంటి పంటల సాగును ప్రోత్సహించవద్దని, రైతులను పరిస్థితులకు అనుగుణంగా ప్రత్యామ్నాయ పంటల వైపు మళ్లించేందుకు అధికారులు క్షేత్రస్థాయిలో విస్తృత అవగాహన కార్యక్రమాలు చేపట్టాలని ఆదేశించారు. జిల్లాలో గత ఏడాదితో పోలిస్తే వరి సాగు విస్తీర్ణాన్ని కనీసం 25 శాతం మేర తగ్గించి, ప్రత్యామ్నాయ పంటలు వేసేలా మండలాల వారీగా ప్రత్యేక కార్యాచరణ రూపొందించాలని సూచించారు. ఈ లక్ష్యం సాధించడంలో ప్రతి అధికారి బాధ్యతాయుతంగా పనిచేయాలని స్పష్టం చేశారు. ఖమ్మం నగరానికి ప్రతిరోజూ అవసరమయ్యే కూరగాయల డిమాండ్ ఎంత ఉంది, ప్రస్తుతం ఏ ప్రాంతాల నుంచి సరఫరా అవుతున్నాయి, జిల్లాలోని రైతుల ద్వారా ఆ అవసరాలను ఎంత మేర తీర్చవచ్చనే అంశాలపై సమగ్ర కార్యాచరణ ప్రణాళిక రూపొందించాలని అధికారులను ఆదేశించారు. జిల్లాలో కూరగాయల సాగు విస్తీర్ణాన్ని గణనీయంగా పెంచేందుకు ప్రత్యేక చర్యలు చేపట్టాలని సూచించారు. తక్కువ నీటి అవసరమున్న పంటల సాగును రైతులు చేపట్టేలా ప్రోత్సహించాలని తెలిపారు. కోతుల బెడద తక్కువగా ఉండే పంటలను గుర్తించి వాటి సాగుపై రైతులకు సూచనలు అందించాలని, అవసరమైన నాణ్యమైన విత్తనాలను ముందుగానే అందుబాటులో ఉంచాలని అధికారులను ఆదేశించారు. ప్రతి వ్యవసాయ విస్తరణ అధికారి (ఏఈఓ) తన పరిధిలో కనీసం 50 ఎకరాల్లో కూరగాయలు, పప్పు ధాన్యాలు, చిరు ధాన్యాల సాగుకు రైతులను ప్రోత్సహించి లక్ష్యాలను సాధించేందుకు కార్యాచరణ రూపొందించాలని కలెక్టర్ ఆదేశించారు. మండలాల వారీగా కాలువల క్రింద, బోరు బావుల క్రింద సాగు విస్తీర్ణం, భూగర్భ జలాల ప్రస్తుత పరిస్థితిపై సమగ్ర నివేదిక సిద్ధం చేసి సమర్పించాలని సూచించారు. ఈ సమాచారాన్ని గ్రామస్థాయి వరకు రైతులకు చేరవేసి, నీటి లభ్యతను బట్టి ఏ పంటలు సాగు చేయాలో స్పష్టమైన అవగాహన కల్పించాలని తెలిపారు. సొంత బోరుబావి ఉన్న రైతులు కూడా సంవత్సరం మొత్తం సరిపడా నీటి లభ్యత ఉంటుందనే పూర్తి భరోసా ఉన్నప్పుడే వరి సాగు చేపట్టాలని, లేకపోతే మధ్యలో నీటి కొరత కారణంగా పంట నష్టపోయే ప్రమాదం ఉందని రైతులకు వివరించాలని సూచించారు. జిల్లాలో ఎరువుల నిల్వలను ఎప్పటి కప్పుడు పర్యవేక్షించాలని జిల్లా కలెక్టర్ అధికారులను ఆదేశించారు. రైతులకు అవసరమైన ఎరువులు సకాలంలో, తగిన పరిమాణంలో అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. ఎలాంటి కొరత తలెత్తకుండా నిరంతరం నిల్వలను సమీక్షిస్తూ, జిల్లాలోని ప్రతి రైతుకు అవసరమైన ఎరువులు అందేలా సమన్వయంతో పనిచేయాలని అధికారులకు దిశానిర్దేశం చేశారు. ఈ సమావేశంలో జిల్లా వ్యవసాయ శాఖ అధికారి డి.పుల్లయ్య, పశు సంవర్థక శాఖ అధికారి డాక్టర్ బి.పురంధర్, డిసిఓ గంగాధర్, ఉద్యానవన శాఖ అధికారి అనిత, మత్స్య, ఇతర వ్యవసాయ, ఉద్యానవన శాఖ డివిజన్, మండల అధికారులు, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# బోనకల్ ఇంచార్జ్ ఎంపీ ఓ గా కృష్ణ చైతన్య బాధ్యతలు



**బోనకల్, జులై 17 (ప్రజాజ్యోతి):** బోనకల్ మండల ఇంచార్జ్ ఎం పి ఓ గా మండల పరిధిలోని ముష్టికుంట్ల గ్రామపంచాయతీ కార్యదర్శిగా విధులు నిర్వహిస్తున్న కృష్ణ చైతన్యను నియమించారు. శుక్రవారం కృష్ణ చైతన్యకు బోనకల్ ఎంపీడీవో రురావత్ రమాదేవి చేతుల మీదుగా నియామక పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... మండలంలో ప్రజా సమస్యల పరిష్కార దిశగా పనిచేస్తానని, అన్ని గ్రామపంచాయతీలో ఎటువంటి సమస్యలు లేకుండా పరిష్కరించే దానికోసం కృషి చేస్తానని, మండల ప్రజలకు అందుబాటులో ఉండి మెరుగైన సేవలు అందిస్తానని అన్నారు. మండలంలో నాయకులు, ప్రజలు అందరూ సహకరించాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో బోనకల్ పంచాయతీ కార్యదర్శి కోలా రాజేశ్వరి, రావినూతల పంచాయతీ కార్యదర్శి వినోద్ తదితరులు పాల్గొన్నారు.

# ఎస్ఐఆర్ విజయానికి కాంగ్రెస్ బీఎల్ఏలకు భట్టి ఆదేశాలతో బ్యాగుల పంపిణీ



**మధిర, ప్రజాజ్యోతి** పట్టణంలో నిర్వహిస్తున్న ఎస్ఐఆర్ కార్యక్రమంలో పాల్గొంటున్న కాంగ్రెస్ పార్టీ బీఎల్ఏలకు తెలంగాణ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క ఆదేశాల మేరకు బ్యాగులను శుక్రవారం మధిర పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు తలుపుల వెంకటేశ్వర్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా తలుపుల వెంకటేశ్వర్లు మాట్లాడుతూ, ఎస్ఐఆర్ కార్యక్రమాన్ని విజయవంతం చేయడంలో బీఎల్ఏలు కీలక పాత్ర పోషించాలని, ప్రతి అర్హులైన ఓటరిని చేరుకొని ప్రతి బూత్ లో 95% ఓటర్లను చేర్చేవిధంగా ఎస్ఐఆర్ ప్రక్రియను వేగవంతం చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ దార నాగార్జున, బీఎల్ఏలు కోరంపల్లి చంటి కోటా డేవిడ్ దోర్నాల నాగమురళి మోదుగు బాబు ఆదిమూలం పుల్లారావు మైలవరపు చక్రి, షేక్ రబ్బానీ నకిరికంటి గోవింద్ వినోద్ సుధీర్ కమలాకర్, రంజిత్ సాహు దోర్నాల సునీల్ నాగబోయిన రామారావు బండారు నరసింహారావురవి కుమార్ జహంగీర్ రవి గౌసుద్దీన్ తదితరులు పాల్గొన్నారు.

# వేద పండితుల నుండి ఆశీర్వచనాలు అందుకున్న బొగ్గుల గోవర్ధన్ రెడ్డి



**ఎర్రుపాలెం ప్రజాజ్యోతి** మండల పరిధిలోని వెంకటాపురం గ్రామం సీనియర్ కాంగ్రెస్ నాయకులు సర్పంచ్ బొగ్గుల గోవర్ధన్ రెడ్డి శుక్రవారం జమలాపురం వెంకటేశ్వర స్వామి ఆలయ వేద పండితులు ప్రధాన అర్చకులు శీను బాబు అర్చకులు రాజుశర్మ లు గత కొన్ని రోజులు క్రితం జమలాపురంలో జరిగిన మహా కుంభాభిషేకం ధ్వజస్తంభ ప్రతిష్ట పదహారు రోజులు పండుగ సందర్భంగా వారి నుండి ఆయన ఆశీర్వచనాలు పొందారు. ఈ కార్యక్రమంలో రాజుపాలెం సొసైటీ అధ్యక్షులు వెన్నపూస కృష్ణారెడ్డి ,ఎర్రుపాలెం మండల కెమిస్ట్రీ & డ్రగ్గిస్ట్ అధ్యక్షులు కర్నాటి సుధాకర రెడ్డి వేముల వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

# కెజిబివి సమస్యలపై సీఎంకు పోస్ట్ కార్డు ఉద్యమం

### డిజిటల్ హెల్త్ కార్డ్ ప్రారంభించడం పట్ల హర్షం వ్యక్తం చేసిన టీఎస్ యుటిఎఫ్



**బోనకల్, జులై 17(ప్రజా జ్యోతి):** టీఎస్ యుటిఎఫ్ రాష్ట్ర కమిటీ పిలుపులో భాగంగా రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి కేజీబీవీ సమస్యలపై పోస్ట్ కార్డు ఉద్యమం చేపట్టనైనది. ఇట్టి కార్యక్రమాన్ని కేజీబీవీ బోనకల్ నందు మధ్యాహ్న భోజన సమయంలో శుక్రవారం నాడు టీఎస్ యుటిఎఫ్ జిల్లా కార్యదర్శి గుగులోతు రామకృష్ణ ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... కేజీబీవీ టీచర్లను శ్రమదోపిడి చేస్తున్నారని, శ్రమకు తగ్గ మినిమం టైం స్కేల్ ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఉద్యోగాలను రెగ్యులర్ చేయాలని, పోస్ట్ కు తగ్గ మినిమం వేతనం ఇవ్వాలని, రెగ్యులర్ ఉద్యోగులు, ఉపాధ్యాయుల వినియోగించుకున్న సెలవులన్నీ వినిగించుకునే విధంగా అవకాశం కల్పించాలని, హాస్టళ్లకు కేర్ టేకర్లను నియమించాలని, ఉపాధ్యాయులను బోధనకే పరిమితం చేయాలని, ఆరోగ్య కార్డులు కేజీబీవీ ఉద్యోగులందరికీ అందించాలని డిమాండ్ చేశారు. అదేవిధంగా వార్షిక ఇంక్రిమెంట్లు మంజూరు చేయాలని, పిఆర్సి విడుదల చేయాలని, పెండింగ్ బిల్లులు లేకుండా, పెండింగ్ డిఎలు లేకుండా ముఖ్యమంత్రి హామీలు అమలు చేయాలని కోరారు .మహాత్మ జ్యోతిబాపూలే గురుకుల పాఠశాలల సమయసారిణిని మార్చాలని, గురుకుల ఉపాధ్యాయులకు 010 పద్ధతి ద్వారా వేతనం చెల్లించాలని, ఆరోగ్య కార్డులు అందించాలని, ఆయా పాఠశాలల సమావేశాల వద్ద వారు ముఖ్యమంత్రికి విజ్ఞప్తి చేశారు. సమస్యలు పరిష్కారం కానిచో దశల వారి పోరాటం చేస్తామని తెలియజేశారు. హెల్త్ కార్డులు ప్రారంభించటం పట్ల హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో టీఎస్ యుటిఎఫ్ మండల అధ్యక్షులు చిన్న రంగారావు, సీనియర్ నాయకులు సీనియర్ నాయకులు కె. లక్ష్మణరావు, కే. సురేష్, శశికళ, కేజీబీవీ ఎస్ ఓ సక్కుబాయి, రాణి, మరియమ్మ ,చంద్రకళ, జీవినిర్మల, శైలజ, వి.జయ కుమారి, ఝూన్సీ, సుధారాణి, సుజాత, సునీత తదితరులు పాల్గొన్నారు.

## సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కుల పంపిణీ




**ముదిగొండ జులై 17(ప్రజా జ్యోతి )** న్యూ లక్ష్మీపురం గ్రామంలో రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క సిఫారసుతో మంజూరైన సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను కాంగ్రెస్ పార్టీ మైనారిటీ సెల్ జిల్లా ఉపాధ్యక్షులు మాజీ సర్పంచ్ మహమ్మద్ అజ్గర్ మరియు న్యూ లక్ష్మీపురం గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పల్లెపొంగు రమేష్ మరియు గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు చేతుల మీదగా లబ్ధిదారులకు అందజేశారు. అనారోగ్య కారణాలతో ఆపదలో ఉన్నవారికి ఆపన్న హస్తం అందించడమే సీఎం రిలీఫ్ ఫండ్ ప్రధాన ఉద్దేశం అని అజ్గర్ అన్నారు. లబ్ధిదారుల వివరాలు: 1, రాసమల్ల సైదమ్మ w/o వెంకన్న 20,000/– ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి దేగల సురేష్, మాజీ వార్డ్ మెంబర్ మారుతి వీరయ్య, సల్మాన్, గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు చెరుకూరి నాగేశ్వరరావు, మహమ్మద్ జాఫర్, మహమ్మద్ ఫరీద్, గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## కట్టకూరు గ్రామంలో సీసీ రోడ్డు ప్రారంభోత్సవం



**ముదిగొండ, జులై 17 (ప్రజాజ్యోతి)** ముదిగొండ మండలం కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గుడిపూడి బుచ్చయ్య ఆధ్వర్యంలో, కట్టకూరు గ్రామ శాఖ కమిటీ సూచన మేరకు కట్టకూరు గ్రామంలో సీసీ రోడ్డు ప్రారంభోత్సవ కార్యక్రమం ఘనంగా నిర్వహించబడింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గుడిపూడి బిచ్చయ్య హాజరయ్యారు. అలాగే మండల ఇన్‌చార్జిలు పసుపులేటి దేవేంద్రం, ధర్మానాయక్ పాల్గొన్నారు. కట్టకూరు గ్రామ అభివృద్ధి కోసం ఎస్సీ సబ్ ప్లాన్ నిధుల కింద రూ.80 లక్షలు మంజూరుకాగా, అందులో భాగంగా రూ.27 లక్షల వ్యయంతో నిర్మించిన సీసీ రోడ్లను ప్రారంభించడం జరిగింది. ఈ కార్యక్రమంలో కట్టకూరు గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు, సర్పంచ్, వార్డు సభ్యులు, గ్రామ పెద్దలు, మాజీ సర్పంచ్‌లు, మాజీ వార్డు సభ్యులు, కార్యకర్తలు మరియు ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

## వర్షపు నీటిని ఒడిసి పట్టి జల వనరులను కాపాడుకుందాం

### మున్సిపల్ చైర్ పర్సన్ సామినేని సుజాత



**మధిర ప్రజా జ్యోతి** పడిపోతున్న భూగర్భ జలాలను పునరుద్ధరించడం,వర్షపు నీటిని ఒడిసి పట్టి జల వనరులను కాపాడుకోవడం ప్రతి ఒక్కరి సామాజిక బాధ్యత అని మధిర మున్సిపల్ చైర్‌పర్సన్ సామినేని సుజాత స్పష్టం చేశారు.మధిర మున్సిపాలిటీ ఆధ్వర్యంలో జల్ సంచయ్ జన్ భగీదారి (జె.ఎస్.జె.బి) 3.0 కార్యక్రమాన్ని శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మున్సిపల్ కార్యాలయం వద్ద జల సంరక్షణపై ప్రత్యేక ప్రతిజ్ఞ చేసిన అనంతరం చైర్‌పర్సన్ సామినేని సుజాత మాట్లాడుతూ,నేటి ప్రకృతి వైపరీత్యాలు,నీటి ఎద్దడిని దృష్టిలో ఉంచుకుని,జల పొదుపును ఒక ఉద్యమంగా చేపట్టాలని కోరారు.ప్రతి ఇంటిలో, విద్యా సంస్థల్లో,ప్రభుత్వ–ప్రైవేట్ కార్యాలయాల్లో ఇంకుడు గుంతల (రైన్ వాటర్ హార్వెస్టింగ్ పిట్స్) ఏర్పాటును తప్పనిసరి చేసుకోవాలి.వర్షపు నీటిని వృథా చేయకుండా భూమిలోకి మళ్లించడం ద్వారానే భావితరాలకు సురక్షితమైన జల భవిష్యత్తును అందించగలం అని ఆమె పేర్కొన్నారు.కార్యక్రమంలో భాగంగా మున్సిపల్ కార్యాలయం నుండి పట్టణ ప్రధాన వీధుల గుండా భారీ అవగాహన ర్యాలీ నిర్వహించి ప్రజల్లో చైతన్యం నింపారు.అనంతరం సి.పి.ఎస్ పాఠశాల విద్యార్థులకు జల సంరక్షణ అంశంపై నిర్వహించిన డ్రాయింగ్, వ్యాస రచన పోటీలు ఆలోచింపజేసేలా సాగాయి. ప్రతిభ కనబరిచిన విజేతలకు చైర్‌పర్సన్, మున్సిపల్ కమిషనర్ కె. సామ్యూల్ బెనెటిక్ ఇజ్రాయెల్ పాల్, వైస్ చైర్మన్ కోనదని కుమార్,వార్డు కౌన్సిలర్లు చేతుల మీదుగా బహుమతులు ప్రదానం చేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ అధికారులు,మెప్మా సిబ్బంది,ఉపాధ్యాయులు, విద్యార్థులు,స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

## సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు పంపిణీ



**ముదిగొండ జులై 17(ప్రజా జ్యోతి )** రాష్ట్ర ఉపముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క ఆదేశాల మేరకు ముదిగొండ మండలంలోని పలుగ్రామాలకు చెందిన సీఎం రిలీఫ్ లబ్ధిదారులకు రూ.31 లక్షల 103 సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను, 55 మంది సర్ ప్రోగ్రామ్ లో పాల్గొంటున్న బియల్ఎ లకు కిట్లు మేడేపల్లిలో అందజేసిన కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు గుడిపూడి బుచ్చి రామయ్య ఈ కార్యక్రమంలో పాల్గొన్న నాయకులు ధర్మానాయక్,కుంచపు లింగయ్య, చెరుకుపల్లి జగన్నాథం, కొత్తపల్లి నాగలక్షి , సత్యనారాయణ , సంజీవరెడ్డి, మాధవరావు, నాగరాజు, శంకర్, ఉపేందర్, పాషా,నాగేశ్వరావు పాల్గొన్నారు.

## ముదిగొండ డంపింగ్ యార్డ్ లో గవర్నమెంట్ ఔషధాలు కలకలం



**ముదిగొండ జులై 17(ప్రజా జ్యోతి )** ప్రభుత్వం ప్రజలకు ఉచితంగా అందిస్తున్న ఔషధాలను కొంతమంది ఆర్ఎంపీలు అధిక మొత్తంలో తెచ్చుకొని వాటినే ప్రజలకు విక్రయిస్తూ సంపాదించుకుంటున్న ఘటన ముదిగొండ మండలంలో రేకెత్తుతుంది. పారిశుద్ధ్య కార్మికులను కల్లుగప్పి ఆర్ఎంపీ ఉపయోగించిన నీడిల్ సెలూన్ బాటిల్లు ఇంజక్షన్లు ఇతరత్రా ఔషధాలకు సంబంధించిన వస్తువులు రోగికి ఉపయోగించిన కాటన్ క్లాత్ లు గుట్టు చప్పుడు కాకుండా ప్లాస్టిక్ కవర్లలో మూటలు కట్టి ఇంటింటికీ తిరిగి చెత్త సేకరించే వాహనాలు వేస్తున్నారు అని వ్యక్తమౌతుంది అనుమానం వ్యక్తం అవుతుంది. మరి కొంతమంది ఆర్ఎంపీలు డబ్బులు సంపాదించుకునే క్రమంలో ప్రభుత్వ ఆసుపత్రికి కొంతమందిని పంపించి ఎక్కువ మోతాదులో ఔషధాలను సేకరించి వాటిని అధిక రేట్లో కు గ్రామ పరిధిలో రోగులకు అమ్ముతున్నారని అనుమానాలు వ్యక్తం అవుతున్నాయి. ఎక్కువ మోతాదులో సేకరించిన ఔషధాలు అమ్ముడుపోకపోవడంతో రాత్రి సమయంలో మూటల్లో కట్టి ఆ ప్రభుత్వ ఔషధాలను డంపింగ్ యార్డ్ లో పడబోసినట్లుగా విశ్వసనీయ సమాచారం. దీనిపై రంగంలో దిగిన గవర్నమెంట్ హాస్పటల్ డాక్టర్ నాగేంద్ర ప్రసాద్ విచారణ చేపట్టారు.

## జమలాపురం ఆలయంలో పదహారు రోజుల పండుగ

### తుళ్ళూరు దంపతులను సన్మానించిన గ్రామస్తులు.



**ఎర్రుపాలెం ప్రజా జ్యోతి** మండలంలోని జమలాపురం గ్రామంలో జీవధ్వజ ప్రతిష్టల 16 రోజుల పండుగను శుక్రవారం ఘనంగా నిర్వహించారు. జమలాపురం ఆలయం స్వర్ణోత్సవాలలో భాగంగా ఈ నెల 2 న శ్రీవారి ఉప ఆలయాలైన శ్రీ అలివేలుమంగా, పద్మావతీ ఆలయాలతో పాటు శ్రీ సోమేశ్వరస్వామి ఆలయానికి జీవ ధ్వజ ప్రతిష్టలు నిర్వహించారు. 16 రోజుల పాటు నిత్యపూజలు అర్చనలు అనంతరం భక్తుల ఆధ్వర్యంలో యగశాలలో పొంగలి తయారుచేసి జీవ ధ్వజాలకు నివేదించారు. ఈ సందర్భంగా మహా కుంభాభిషేకం కార్యక్రమాన్ని విజయవంతం చేసి, నిర్వహణకు విశేష కృషిచేసిన కమిటీ అధ్యక్షుడు తుళ్ళూరు కోటేశ్వరరావు, సర్పంచ్ నిర్మాలకుమారి దంపతులను, దేవస్థాన సిబ్బంది, గ్రామస్థులు సత్కరించారు. శాలువాలు, పూలమాలతో సన్మానించి, శ్రీవారి జ్ఞాపికను బహుమతిగా అందజేశారు. అనంతరం భక్తులకు మహన్నాదానం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ ప్రధాన అర్చకుడు ఉప్పల శ్రీనివాస్ శర్మ, అర్చకుడు రాజీవ్ శర్మ, జూనియర్ అసిస్టెంట్ కృష్ణప్రసాద్,కమిటీ సభ్యులు నన్నపనేని రామారావు,మిర్యాల శ్యామ్ ప్రసాద్, ఎల్వీ నారాయణరెడ్డి, చొప్పవరపు శ్రీనివాసరావు, ఉయ్యూరు శ్రీనివాసరావు, సుకవాసి రమేష్,గొల్లపూడి వెంకటేశ్వరావు,వేమిరెడ్డి అంకిరెడ్డి, సేవాసమితి సభ్యులు తదితరులు పాల్గొన్నారు.